సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

78932 44734

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

ప్రమాదకరంగా ఫ్యూజ్ బాక్స్



నేలపై ఉన్న ఫ్యూజ్ బాక్స్

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం మరిడిమాంబ ఆలయం వద్ద గెడ్డకు ఆనుకుని ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. దీని చెంతనే ఫ్యూజ్ జంక్షన్ బాక్స్ ఉంది. ఇది నేలకు దగ్గరగా రక్షణ లేకుండా ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. ఏమరపాటుగా ఎవరు తాకినా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు సమస్యను గుర్తించి ఫ్యూజ్ బాక్సు ఎత్తు పెంచడంతో పాటు మూత ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

కూర్మన్నపాలెం: దువ్వాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు దువ్వాడ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం జీవీఎంసీ 88వ వార్డు పరిధి యాదవ జగ్గరాజుపేట పెట్రోల్ బంక్ ఎదురుగా గ్రీన్ సిటీకి వెళ్లే రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్టు సమాచారం మేరకు దువ్వాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన వ్యక్తి నీలం రంగు అండర్‌వేర్, ఎరుపు రంగు టవల్ ధరించి ఉన్నాడని, వయస్సు సుమారు 40 ఏళ్లు పైబడి ఉంటుందని గుర్తించారు. సదరు వ్యక్తికి చెందినవారు ఎవరైనా ఉంటే దువ్వాడ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలని తెలిపారు.

ఉక్కు ఉద్యోగికి సీఎండీ అభినందన



గోపాల్‌ను అభినందిస్తున్న స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్

ఉక్కునగరం: ఎంబీఏలో గోల్డ్ మెడల్ అందుకున్న ఉద్యోగిని స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ అభినందించారు. స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎం.గోపాల్ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ (మార్కెటింగ్‌లో గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఉక్కు పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో గోపాల్‌ను సీఎండీ అతుల్‌భట్ అభినందించారు. కార్యక్రమంలో ఉద్యోగులు ఎస్. బలరామ్, జి. ఆనంద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే హక్కు లేదు



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం కుటిల రాజకీయంతో చేస్తున్న అనాలోచిత నిర్ణయాలకు కార్మికుల జీవితాలు బలవుతున్నాయని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులన్నారు. కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 1067వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులతో పాటు వైఎస్సార్‌టీయూసీ, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని మోదీ తన నిరంకుశత్వ పాలనతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారని, సంపద సృష్టించలేని బీజేపీకి అమ్మే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

సంక్రాంతి సందడి

తెలుగు లోగిళ్లలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. భోగి వెలుగుల్లో మిరుమిట్లు గొలిపాయి. ప్రతి ఇంట రంగవల్లుల వర్ణాలు, గొబ్బెమ్మలు, డూడూ బసవన్నల పల్లెపదాలు, హరిదాసుల కీర్తినలు, ఢమరుక నాదాలు, జంగమదేవరల జేగంటలు, పిట్టలదొరల బడాయి కబుర్లతో పట్నాలు కూడా పల్లెల్ని తలపిస్తూ.. సంప్రదాయ కాంతులను విరజిమ్ముతున్నాయి.

- భోగి మంటల వెలుగులు
- ముంగిళ్లన్నీ రంగువల్లుల వర్ణాలు
- వెల్లివిరుస్తున్న ఆనందోత్సవాలు

గోపాలపట్నం: సంప్రదాయ దుస్తులు...తెలుగుదనం ఉట్టిపడేలా మహిళలు వేసిన రంగవల్లులతో వీధులు సుందరంగా దర్శనమిచ్చాయి. భోగి మంటలు చుట్టూ కుటుంబ సభ్యులు చేరి సందడి చేశారు. గోపాలపట్నం, ఎన్ఏడీ ప్రాంతాల్లో ఆదివారం భోగి పండగను ఘనంగా నిర్వహించారు. ప్రతీ వీధిలో భోగి మంటలు వేసి సంప్రదాయ దుస్తులతో వేడుకలు చేసుకున్నారు. శాంతినగర్‌లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆయన ఇంటి వద్ద భోగి మంటలు వేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే ప్రాంతంలో గంగిరెద్దులవారు, హరిదాసులు ప్రతీ ఇంటికి వెళ్లి తమ సాంప్రదాయాల్ని తెలియజేస్తూ ప్రజల నుంచి స్వయం పాకాన్ని స్వీకరించారు.



గోపాలపట్నం ప్రధాన రహదారిలో భోగి మంట వద్ద ఉమ్మడి కుటుంబం



సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దుల ఆటను ప్రదర్శిస్తున్న దృశ్యం

మల్కాపురంలో..

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో పలు చోట్ల భోగి పండగను ఆదివారం ఘనంగా చేసుకున్నారు. మల్కాపురం పల్లివీధిలో పెద్ద భోగి మంట వేశారు.ఆ మంట చుట్టూ హ్యాపీ భోగి అంటూ కేరింతలు కొట్టారు.అలాగే మల్కాపురం మార్కెట్ వీధి, గాంధీజీవీధి,ప్రకాష్‌నగర్,జనతాకాలనీ, శ్రీహరిపురం,నక్కవానిపాలెం,పాతచెక్‌పోస్టు ఏరియా వద్ద భోగి మంటలువేశారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

గోపాలపట్నం: మర్రిపాలెం వుడా లేఅవుట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపార్కులో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, దుర్గ దంపతులు ముగ్గులను పరిశీలించారు. స్థానికులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ప్రకటించారు. వారికి శ్రీధర్ నగదు బహుమతులు అందించారు. ఈ మేరకు ఇక్కడి సరదాగా కోడి పందాలు నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు ముచ్చటగొలిపాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుని వాక్యాలు అలరించాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ కృష్ణ, నిర్వాహకులు అసోసియేషన్ కార్యదర్శి పీవీసురేష్, కోశాధికారి కనకారావు, సంయుక్త కార్యదర్శి అరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఏడీలో భోగి మంట వద్ద సంప్రదాయ నృత్యాలు చేస్తున్న యువత



ముగ్గుల పోటీల విజేతలకు నగదు బహుమతి అందిస్తున్న జియ్యాని శ్రీధర్



శాంతినగర్‌లో భోగి మంటల వద్ద డిప్యూటీ మేయర్ కుటుంబ సభ్యులు, స్థానికులు



కోళ్ల పందాలు వేస్తున్న అసోసియేషన్ నాయకులు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



మల్కాపురంలో భోగి మంట వద్ద చిన్నారుల సందడి



భోగి మంట

ఘనంగా గోదాదేవి కల్యాణం



గోదాదేవి కల్యాణం చేస్తున్న అర్చకులు



గోదాదేవి సారె తీసుకొస్తున్న మహిళలు

కంచరపాలెం: స్థానిక గొల్ల కంచరపాలెంలోని కోదండ సీతారామస్వామి, సంపత్ వేంకటేశ్వర, ధనలక్ష్మి దేవి ఆలయంలో ఆదివారం గోదా రంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గోపినంబాక గోవర్ధనాచార్యులు నేతృత్వంలో పండితులు గోదాదేవి రంగనాథులను ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు గోదాదేవికి సారె సమర్పించారు. పవళింపు సేవ, భజన చెట్టుకు పూజలు, తిరువీధి ఉత్సవం నిర్వహించారు. శ్రీరామా సేవా సమాజం యాదవ్ గ్రామాధ్యక్షుడు పల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామి సేవ గరిడీ సంఘం ఆధ్వర్యంలో తిరువీధి ఉత్సవం నిర్వహించారు. కంచరపాలెం పరిధిలోని ప్రాంతాల్లో తోడపెద్దును ఊరేగిస్తూ బియ్యం, పప్పు, నూనె తదితర సామగ్రి సేకరించారు.

భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం నగరాలవీధి రామాలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు. మహిళలు వేకువ జామునే ఆలయానికి చేరుకుని గోదాదేవికి పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు లలిత పారాయాణ,విష్ణు నామాలను జపించారు.అలాగే శ్రీహరిపురం హరిహర క్షేత్రంలో కూడా గోదా కల్యాణం జరిపారు. అలాగే పలు ప్రాంతాల్లో చిన్నారులకు భోగి పండ్లు వేసి చిన్నారులను ఆశీర్వదించారు.

కమనీయం..

సింహాచలం: భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన కొండదిగువ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీగోదా రంగనాథుల కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. 85 మంది ఉభయదాతలు కల్యాణంలో పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణలో మునిగితేలారు. వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తిని రంగనాథుడిగా అలంకరించారు. గోదాదేవిని పెళ్లి కూతురుగా ముస్తాబు చేశారు. వేద మంత్రోచ్చరణలు, మేళతాళాలు మధ్య ఆలయంలోంచి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి వేదికపై అదిష్ఠింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్ర బెల్లం, మాంగల్య దారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నేత్రపర్వంగా జరిపారు. అడవివరం గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, ట్రస్టుబోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు స్వామిని దర్శించుకున్నారు.



వేదికపై వెంకన్న, గోదాదేవి, శ్రీదేవి, భూదేవి కల్యాణ ఉత్సవమూర్తులు

మద్యం మత్తులో న్యాయవాది మృతి

అల్లిపురం : విపరీతంగా మద్యం తాగటంతో న్యాయవాది మృతి చెందిన ఘటన టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ బి.తిరుమలరావు తెలిపిన వివరాల ప్రకారం రొంకాన శ్రీకాంత్ (41) న్యాయవాద వృత్తి చేస్తున్నారు. ఇతను నాలుగు రోజులుగా ఇంటికి వెళ్లకుండా తన కార్యాలయంలోనే మద్యం తాగుతూ ఉండిపోయారు. ఈ నెల 12వ తేదీన ఆయన కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా లలితాకాలనీలో గల ఆఫీసులో ఉన్నానని సమాధానం చెప్పారు. అతని మామయ్య 13వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో అతని కార్యాలయానికి వెళ్లి చూడగా తలుపు వేసి ఉంది. సందులో నుంచి చూడగా కింద పడిపోయి వున్నారు. ఫోన్ చేయగా రింగ్ అవుతున్నా ఫోన్ తీయకపోవటంతో తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూశారు. అతను ఎంతకీ లేవకపోవటంతో 108కి ఫోన్ చేశారు. వారు చూసి చనిపోయినట్లు తెలిపారు. మృతుని మామ గుండ్ల గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ ..

సింహాచలం: జీవీఎంసీ 98వవార్డు అప్పన్నపాలెం వద్ద బీఆర్‌టీఎస్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న మహిళ మృతి వార్త తెలుసుకుని అప్పన్నపాలెం వాసులంతా కన్నీరుమున్నీరుగా విలపించారు.పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాలు.. అప్పన్నపాలెంలో నివాసం ఉంటున్న గొలగాని అప్పలకొండ(57) స్థానికంగా పలు ఇళ్లలో పని చేస్తుంది. భర్త అప్పారావు, కొడుకు, కూతురుతో అప్పన్నపాలెంలో నివాసం ఉంటోంది. భర్త అప్పారావు నడవలేని స్థితిలో ఉంటున్నాడు. కొడుకు డిగ్రీ పూర్తిచేశాడు. కూతురు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇళ్లలో పనిచేస్తూ కుటుంబానికి అప్పలకొండ ఆధారంగా ఉంది. కాగా ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో అప్పన్నపాలెం వద్ద అప్పలకొండ రోడ్డు దాటుతుండగా బీఆర్‌టీఎస్ రోడ్డులో పాత గోశాల నుంచి వేపగుంట వైపు వెళ్తున్న ఆర్టీసీబస్ ఆమెను ఢీకొట్టింది. టైరు కింద పడిపోవడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. విషయం తెలుసుకున్న అప్పలకొండ బంధవులు, అప్పన్నపాలెం నివాసితులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకుని విలపించారు. పెందుర్తి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒత్తిడి అధిగమించడానికే పరీక్షా పే చర్చ



విద్యార్థులు వేస్తున్న చిత్రాలను పరిశీలిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ కొల్లబాబు

సింధియా: విద్యార్థులకు పరీక్షలపై భయాన్ని పోగొట్టి విజయం సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కేంద్రీయ విద్యాలయం-1 వైస్ ప్రిన్సిపాల్ కొల్లబాబు అన్నారు. మల్కాపురం నౌసేనబాగ్ కేంద్రీయ విద్యాలయం-1లో ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ మైంగీ ఆధ్వర్యంలో పరీక్షా పే చర్చ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆదివారం డ్రాయింగ్ కాంపిటేషన్, ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. డ్రాయింగ్ టీచర్ సుసీర్‌కుమార్ విద్యార్థులు వేసిన చిత్రాలను పరిశీలించి ప్రతిభ ఆధారంగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్త వెలుగులు



జింక్ నుంచి ఆర్టీసీ డిపోకు వచ్చే మార్గంలో వెలుగులు



నక్కవానిపాలెం నుంచి శ్రీహరిపురం వచ్చే మార్గంలో లైట్లు

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని ప్రధాన మార్గాలు కాంతులీనుతున్నాయి. గతంలో వీధిలైట్లు వెలగక ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడేవారు. నేడు ఆ పరిస్థితి లేదు. జీవీఎంసీ 40,58,59,60,61,62,63వ వార్డుల పరిధిలో సుమారు రెండు వందల వీధి లైట్లు కొత్తవి అమర్చారు.అలాగే మల్కాపురం,శ్రీహరిపురం,కోరమాండల్,గాజువాక ఆర్టీసీ డిపో,జింక్ ప్రధాన సేవా మార్గాల్లో విద్యుత్ షో ల్యాంప్స్‌ను జీవీఎంసీ విద్యుత్ విభాగ సిబ్బంది మార్చారు. దీంతో ఆయా ప్రాంతాల్లో కాంతులు విరబూస్తున్నాయి.

పండగ రద్దీ



రైలు ఎక్కేందుకు బోగీ వద్ద గుమిగూడిన జనం



గోపాలపట్నం రైతు బజారులో వినియోగదారుల రద్దీ

గోపాలపట్నం: సంక్రాంతి పండగ వచ్చిందంటే పట్టణాలు ఖాళీ అవుతాయి. ఎక్కవ శాతం మంది పట్టణ ప్రజలు పల్లెబాట పట్టారు. దీంతో రైల్వే స్టేషన్లు, బస్ స్టేన్లు రద్దీగా మారాయి. ఎక్కవ మంది భోగి పండగ చేసుకుని సంక్రాంతికి సొంత గ్రామాలకు తరలి వెళ్లారు. వీరిలో ఎక్కువ మంది కూలీలు, చిరుద్యోగులు కావడంతో వారికి పేమెంట్లు అందిన తర్వాత ఇంటికి కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుని బయలుదేరుతారు. దీంతో భోగి రోజు ఎక్కువ రద్దీ నెలకొంది. ఆదివారం సింహాచలం రైల్వే స్టేషన్ వద్ద పలు రైళ్ల కోసం ప్రయాణికులు ఎదురు చూస్తూ కనిపించారు. పలు రైళ్లలో బోగీ లోపలికి అగుడు పెట్టే పరిస్థితి లేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

రైతు బజారు కిటకిట

పండగ సందర్భంగా రైతు బజారులో రద్దీ ఎక్కువగా ఉంది. సంక్రాతి పూజకు అవసరమయ్యే పూజా సామగ్రి, కాయగూరలు వంటి వస్తువుల కొనుగోలు కోసం అధిక సంఖ్యలో వచ్చారు. గోపాలపట్నం రైతు బజారు వినియోగదారులతో కిటకిటలాడింది.

నేడు ప్రసన్న వినాయక తీర్థం



ప్రసన్న వినాయక స్వామి

కంచరపాలెం: స్థానిక జాషువానగర్‌లో సంక్రాంతి వేడుకల్లో భాగంగా సోమవారం ప్రసన్న వినాయక దేవాలయం వద్ద తీర్థం (పరస) నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ గుమ్మిడి అచ్చిబాబు తెలిపారు. ఈ సందర్భంగా నేలవేషాలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్, పలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తీర్థం సందర్భంగా ప్రసన్న వినాయకున్ని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్టు అచ్చిబాబు తెలిపారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ వెస్ట్
8978872250

సింహగిరిపై విశేషంగా ధారోత్సవాలు

సింహాచలం: సింహగిరిపై నాలుగోరోజు ఆదివారం ధారోత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను ఒక పల్లకీలో, మరో పల్లకీలో సువర్ణ అమ్మవారిని, చతుర్భుజ తాయారు అమ్మవారిని, గోదాదేవి అమ్మవారిని తిరువీధిగా గంగధార వద్దకు తీసుకెళ్లారు. అక్కడ వేదికపై అమ్మవార్లను అదిష్ఠింపజేసి పంచామృతాభిషేకం నిర్వహించి అనంతరం గంగధార వద్ద ఉన్న పురాతన మండపంలో స్వామిని, అమ్మవార్లను అదిష్ఠింపజేశారు. పాశుర విన్నపం పారాయణ చేశారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, అర్చకులు సాతులూరి నరసింహాచార్యులు, శ్రీకాంత్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఉత్సవమూర్తులను తీసుకెళ్తున్న సిబ్బంది



అమ్మవార్లకు అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ బ్రైట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Futhier Studies and Abroad. Ph: 83417 74299 [V- 796971]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 797111]

SEPTIC TANK CLEAN

■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2343]

Real Estate

■ గుంటూరు జిల్లాలో గోరంట్ల, లాం, JKC రోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ X రోడ్డు, రాజధానిలోని ప్లాట్లు పొలములు అ॥కొ॥. 9948779955 [G-8640]

FLAT FOR SALE

■ East Facing - 3BHK 1400 Sft Flat For Sale (Individual Floor) with all amenities (Incl Cupboard works) Near NAD. Ph : 97056 99402, 81211 94944 [V-6653]

PLOT FOR SALE

■ సంక్రాంతి ఆఫర్ రిజిస్ట్రేషన్ 'ఫ్రీ' విశాఖ 77వ వార్డు పరిధిలో 6 లక్షలకే 111 గజాలు ఇల్లు కట్టుకునేలా 150 బిట్లు కలవు. EMI కలదు. ఫోన్ : 80196 24319, 70936 32399 [V-796970]

■ విజయనగరం భోగాపురంలో VMRDA అప్రూవ్డ్ Plots అమ్మకంనకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకులోన్ సదుపాయం కలదు. సంప్రదించండి : 89786 05566 [V-797158]

Wanted

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167597]

■ Wanted (M/F) MLM Leaders, Telecallers, Marketing Executives, Managers, PRO's and Agents, (P/F Time) Salary Negotiable. Ph : 93464 10329 [V- 2347]

■ Wanted Male Vice Principals, Computer Operators and Cashiers. Qualification any Degree/ B.Tech/ P.G, Age Limit: 25 to 45 years. Salary: 10000/- to 25000/- Location: Vizag. Contact: 8008557071, 9248733302 [G-4976]

Services

ASTROLOGY

■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు, ❖ Online / Offline ❖ అడ్మిషన్లు జరుగుచున్నవి ❖ క్లాసులు : ప్రతీ శని, ఆదివారాలలో @ గాయిత్రి కాలేజ్, ద్వారకానగర్, & @ అమర్ కాన్సెప్ట్ స్కూల్, NAD కొత్తరోడ్డు - జొన్నలగడ్డ శ్రీనివాస్, ఫోన్ : 99666 66659, 94413 89808, www.icasindia.org [V- 7525]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.